మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :95 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 01-09-2024 పేజీలు :4 వెల : 2రూ

## దోచుకున్న సొమ్మును కేసీఆర్ కుటుంబ సభ్యులు విదేశాల్లో దాచుకున్నారు



నమస్తే హైదరాబాద్ : పెద్దపల్లి: సింగరేణిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భ్రష్టు పట్టించారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపణలు చేశారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగా సభ ఈరోజు(శనివారం) జరిగింది. ఈ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ...కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని మోసం చేశారని మండిపడ్డారు. పదేళ్ల ఏం పాలన చేశావని అడిగితే తమ ప్రభుత్వంపై విమర్శలకు దిగడమే కానీ .. కేసీఆర్ ఏం చేశారో చెప్పడం లేదని అన్నారు. తమ ప్రభుత్వాన్ని అడగటానికి ఆయనకు ఏం అర్హత ఉందని ప్రశ్నించారు. ప్రజల నుంచి దోచుకున్న సొమ్ము అంతా కేసీఆర్ కుటుంబ సభ్యులు విదేశాల్లో దాచుకున్నారని విమర్శలు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతోందని స్పష్టం చేశారు.

## తెలంగాణకు రెడ్ అలర్ట్



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, ఆగస్టు 31: తెలంగాణ వ్యాప్తంగా రెండు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో భారీ వానల వల్ల ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈరోజు(శనివారం) జిల్లా కలెక్టర్లతో సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ డా. జితేందర్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఫైర్ సర్వీసుల శాఖ డీజీ నాగిరెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా, మున్సిపల్ పరిపాలన విభాగం సంచాలకులు గౌతమ్?లు కూడా ఈ టెలీకాన్ఫరెన్స్?లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ.. తెలంగాణతో పాటు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఏ విధమైన ఆకస్మిక విపత్తు ఎదురైనా వాటిని సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశం కూడా ఉందని హెచ్చరించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు జీహెచ్ఎంసీ, రాష్ట్ర సచివాలయంలోనూ కంట్రోల్ రూమ్?లను తెరవాలని సూచించారు. లోతట్టు, వరద ప్రాంతాల నుంచి ప్రజలు వెళ్లకుండా తగిన విధంగా నిఘా పెట్టాలని అన్నారు. ముఖ్యంగా ఉధృతంగా పారే వాగుల వద్ద ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించి పర్యవేక్షించాలని చెప్పారు. వర్షాల దృష్ట్యా జిల్లాల్లో పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించుకునే నిర్ణయం జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని సీఎస్ స్పష్టం చేశారు. వరద ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాలనుంచి ప్రజలను తరలించి పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసే విషయంలో ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.

2లో

## సైలెన్స్‌కు బ్రేక్..



నమస్తే హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు.. మళ్లీ యాక్టివ్ కానున్నారు. చాలా రోజులుగా సైలెంట్ గా ఉన్న కేసీఆర్ మళ్లీ ప్రజల్లోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బస్సు యాత్ర ద్వారా రాష్ట్రమంతా చుట్టేసిన కేసీఆర్.. ఆ తర్వాత మీడియా సమావేశం కూడా ఏర్పాటు చేయలేదు. రుణమాఫీ, రైతు భరోసా, హైడ్రా, జీవో నెంబర్ 46, పెన్షన్లు ఇలా రకరకాల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటాలు చేస్తున్నా. ఆయన మాత్రం ఎక్కడా ఫ్రంట్ లైన్ లో కనిపించలేదు. కేటీఆర్, హరీష్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు పార్టీ ముఖ్య నేతలే ఇప్పటివరకు పలు కీలక విషయాలపై మాట్లాడుతున్నారు. అయితే.. ఇన్ని రోజులు కవిత జైల్లో ఉండడంతో కేసీఆర్ కూడా ఆవేదనతో ఉన్నారని పార్టీ వర్గాలు చెప్పాయి. తన కూతుర్ని ఇన్ని రోజులపాటు రాజకీయ కక్షతో జైల్లో ఉంచడం ఆయన్ను కొద్దిగా కుంగదీసింది. ఇప్పుడు కవిత జైలు నుంచి బెయిల్ పైకి రావడంతో.. పూర్తిగా పార్టీపై దృష్టి పెట్టాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.. ఇందుకోసం మొదట రైతుల సమస్యలపై జిల్లాల పర్యటనలు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో కేసీఆర్ పర్యటన మొదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. బహిరంగ సభల్లా కాకుండా జిల్లాలో ఎంపిక చేసిన

2లో

## కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు సంచలన ఆరోపణలు



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీమంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్?రావు సంచలన విమర్శలు గుప్పించారు. మంత్రి ఉత్తమ్?కి హరీష్?రావు కౌంటర్ ఇచ్చారు. మాజీ సీఎం కేసీఆర్?ను డెకాయిట్ అని ఉత్తమ్ సంభోదించడం ఆయన దిగజారుడు మనస్తత్వానికి నిదర్శనమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు(శనివారం) తెలంగాణ భవన్?లో హరీష్?రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరీష్?రావు మాట్లాడుతూ... బూతులు మాట్లాడటంలో, అన్ పార్లమెంటరీ భాషను ఉపయోగించడంలో ముఖ్యమంత్రి రేవంత్?కు తానేమి వెనుకబడలేనని నిరూపించాలనుకున్నావా ఉత్తమ్..? అని ప్రశ్నించారు. పేరేమో ఉత్తమ్ కుమార్.. మాట తీరేమో మూసీ ప్రవాహం అని హరీష్?రావు విమర్శలు చేశారు.

**ప్రక్షాళన చేయాలి..**

“రేవంత్ నోటితో పాటూ ఉత్తమ్ నోరు కూడా ప్రక్షాళన చేయాల్సి ఉంది. జలయజ్ఞంలో ఈపీసీ కాంట్రాక్ట్ పద్ధతిని ప్రవేశపెట్టి ఇష్టమున్నట్లు ప్రాజెక్టుల అంచనా విలువలను పెంచేసి, ఏజెన్సీలకు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చే

2లో

## ఆ ఖర్చు మొత్తం నాదే.



నమస్తే హైదరాబాద్ : గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బంపర్ ఆఫర్ ప్రకటించారు. ఇప్పటికే.. గణేష్ మండపాలకు ప్రభుత్వం ఉచిత కరెంట్ ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. ఇప్పుడు బండి సంజయ్ కూడా కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వం ఇచ్చినా ఇవ్వకున్నా తాను మాత్రం మండపం నిర్వాహకులకు విద్యుత్ సదుపాయం కల్పిస్తానని బండి సంజయ్ ప్రకటించారు. తన సొంత డబ్బులు ఖర్చుపెట్టి.. మండపాలకు అయ్యే విద్యుత్ ఖర్చులను భరిస్తానని హామీ ఇచ్చారు. శనివారం రోజున (ఆగస్టు 31న) కరీంనగర్ కమిషనరేట్ కార్యాలయంలో వినాయక నవరాత్రోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ్ మండపాల నిర్వాహకులకు బండి సంజయ్ కొన్ని సూచనలు చేశారు. గణేశ్ మండప నిర్వాకులారా నవరాత్రి దీక్షలు చేపట్టండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయనటానికి తానే ఓ ఉదాహరణ అని తెలిపారు. 30 ఏళ్లుగా నిత్యం భగవంతుడిని పూజిస్తున్నానని.. అందులో వినాయకుడు చాలా పవర్‌ఫుల్ దేవుడని బండి సంజయ్ పేర్కొన్నారు. గణేశ్ మండపాలకయ్యే విద్యుత్ ఖర్చునంతా తానే చెల్లిస్తానని బండి సంజయ్ ప్రకటించారు. మండపాల నిర్వాహకులను కరెంట్ బిల్లులు అడగొద్దని అధికారులను ఆదేశించారు. మండప నిర్వాహకులను విద్యుత్ శాఖ ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. నిమజ్జనం రోజే కాకుండా 9 రోజులపాటు కనీస సౌకర్యాలు కల్పించాలని అధికార యంత్రాంగానికి బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. వైద్య

## నెక్స్ట్ టార్గెట్ అదేనా?





నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, ఆగష్టు 31: హైడ్రా అనే పేరు వినపడితే చాలు హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టేస్తోంది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఎప్పుడు వస్తారో.. ఎక్కడ కూల్చి వేతలు జరుగుతాయో అని భయాందోళనతో ఉన్నారు. ఇప్పటికే అనేక అక్రమ కట్టడాలను కూల్చివేసిన హైడ్రా.. ఇప్పుడు ఆక్రమణకు గురైన మరో చెరువుపై దృష్టి పెట్టింది. తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాదాపూర్ ఈదులకుంట చెరువును పరిశీలించారు. ఈదుల కుంట చెరువు ఆక్రమణకు గురైందనే ఫిర్యాదులు అందడంతో శనివారం నాడు ఆయన చెరువును పరిశీలించారు. రెవెన్యూ రికార్డులలో కానామెట్ గ్రామం సర్వే నెంబర్ 7లో ఈదులకుంట చెరువు 6 ఎకరాల 5 గుంటల విస్తీర్ణం ఉండేది. గతంలో చాలా పెద్ద చెరువుగా ఉండేది. కానీ, ఇప్పుడు పరిస్థితి అలా లేదు. రెవెన్యూ రికార్డులో ఉన్న స్థలానికి.. ఇప్పుడు చెరువు ఉన్న విస్తీర్ణానికి సంబంధమే లేకుండా ఉంది. ఈదులకుంట చెరువు మొత్తం ఆక్రమణకు గురైంది. చెరువు పక్కనే ఉన్న విష్ణు బిల్డర్స్ ఈదులకుంట చెరువును కబ్జా చేస్తున్నారంటూ శేరిలింగంపల్లి సీపీఎం నేత శోభన్ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఇవాళ ఈదులకుంట చెరువును పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. కొంతమంది కబ్జా దారులు భారీ ట్రక్కులతో చెరువుని పూడ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో తాను ఈ చెరువును పరిశీలించినట్లు కమిషనర్ తెలిపారు. మాదాపూర్ ఈదులకుంట చెరువుని వీక్షించి క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. అలాగే చెరువులోకి వచ్చే నాలాను పునరుద్ధరిస్తామని తెలిపారు. నాలాలు, చెరువులు కబ్జాకు గురికాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ మరోసారి స్పష్టం చేశారు.

## తన చిట్టి తల్లికి బారసాల చేసిన రోజే.. ఆ తల్లి గుండె ఆగింది



నమస్తే హైదరాబాద్ : ఆ ఇంట మహాలక్ష్మి పుట్టింది. పాప పుట్టి 21 రోజులు అవ్వడంతో బంధుమిత్రులను పిలిచి.. ఘనంగా బారసాల నిర్వహించారు. ఆ పాప తల్లి సంబరం అంతా ఇంతా కాదు. కానీ విధికి ఆ కుంటుంబాన్ని చూసి కన్ను కుట్టినట్లు ఉంది. గుండెపోటు రూపంలో ఆ తల్లిని పొట్టనపెట్టుకుంది. ఈ ఘటన హైదరాబాద్‌లో వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే.. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం శ్రీరాంనగర్ కాలనీకి చెందిన మామిడాల రాజశేఖర్–శిరీష(28) దంపతులు.. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో పనిచేస్తూ అక్కడే నివాసముంటున్నారు. వీరికి రెండో సంతానంగా ఇటీవలే పాప పుట్టింది. ఆ చిట్టి తల్లికి 21 రోజులు రావడంతో.. గురువారం చుట్టాలని పిలిచి.. హైదరాబాద్‌లోనే ఆనందోత్సాహాల మధ్య బారసాల చేశారు. రాత్రి వరకు కబుర్లు చెప్పుకుని అంతా నిద్రలోకి జారుకున్నారు.

2లో

# సైలెన్స్‌కు బ్రేక్..

కొన్ని ప్రాంతాల్లో కార్నర్ మీటింగ్ లు, గ్రామాల్లో రైతులతో నేరుగా కేసీఆర్ ముఖాముఖి, జిల్లా కేంద్రాల్లో రైతు నాయకులతో సమావేశాలు, మేధావులతో చర్చలు.. ఇలా వినూత్న కార్యక్రమాలతో కేసీఆర్ ప్రజల ముందుకురానున్నారు. కేసీఆర్ పర్యటనకు సంబంధించి ఒకటి రెండు రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారికంగా షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. పార్టీతోపాటు ప్రజల్లోనూ కేసీఆర్ ఎందుకు సైలెంట్ గా ఉంటున్నారన్న చర్చ జరుతున్న తరుణంలో కేసీఆర్ మరోసారి .. ఫ్రంట్ లైన్ ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అయితే.. కేసీఆర్ కూడా మొదట్లో ప్రభుత్వానికి కొంత సమయం ఇచ్చిన తర్వాతే ప్రతిపక్ష పార్టీగా ప్రజల తరపున నిలదీయాలని పలు మార్లు చెప్పారు.. ఇప్పుడు దాదాపుగా ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావొస్తుంది. మరోవైపు ప్రభుత్వం కూడా దూకుడుగా ముందుకెళ్తుంది. దీంతో కేసీఆర్ ప్రతిపక్ష పార్టీ నేతగా కార్యకర్తల్లో జోష్ నింపేందుకు, పనిలో పనిగా పార్టీ ఫిరాయింపుల్ని కూడా అడ్డుకునేందుకు చేస్తున్న ప్రయత్నంగా ఈ పర్యటన ఉంటుందని చెబుతున్నారు. మరోవైపు కొద్ది రోజుల్లో స్థానిక పంచాయతీ ఎన్నికలు రానున్నాయి. గ్రౌండ్ లెవెల్ క్యాడర్ ని మరింత స్ట్రాంగ్ చేయాలంటే ఇప్పుడు కేసీఆర్ టూర్ అవసరమని పార్టీ నేతలు భావిస్తున్నారు.. ఈ తరుణంలో కేసీఆర్ జిల్లాల పర్యటన ఆసక్తికరంగా మారనుంది..

# తెలంగాణకు రెడ్ అలర్ట్

భారీ వర్షాలు, వరదల వల్ల తీసుకునే జాగ్రత్తలపై ప్రజలను ఎప్పటికప్పుడు ప్రసార మాధ్యమాల ద్వారా చైతన్య పరచాలని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లోని తాగునీటి వనరులైన ట్యాంకులు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవడంతోపాటు, అంటూ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్?లను చేపట్టాలని తెలిపారు. వైద్య బృందాలను అప్రమత్తం చేశామని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులను సిద్ధంగా ఉంచామని సీఎస్ శాంతికుమారి తెలిపారు. ప్రస్తుతం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు హైదరాబాద్, విజయవాడలలో ఉన్నాయని, ఏవిధమైన అవసరం ఉన్నా ముందస్తు సమాచారం ఇస్తే ఈ ఎన్డీఆర్ఎఫ్ బృదాలను పంపిస్తామని తెలిపారు. గోదావరి, కృష్ణా నదుల పరివాహక ప్రాంతాల్లోని జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వరదలు, వర్షాల వల్ల కొన్ని చోట్ల చెరువులకు స్థానికులు గండ్లు పడే అవకాశం ఉందని, దీనివల్ల లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈవిధమైన చర్యలను పాల్పడకుండా నీటిపారుదల శాఖ అధికారులతో పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో పోలీస్, నీటిపారుదల శాఖ, విపత్తుల నిర్వహణ శాఖ, పంచాయతీ రాజ్ తదితర శాఖలతో కలసి సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్లను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్?లో మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తం చేయడంతో పాటు, మ్యా?న్ హోల్లను తెరవకుండా నిఘా ఉంచాలని ఆదేశించారు. డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని పోలీస్ కమిషనర్ కార్యాలయాలు, ఎస్పీలను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రధానంగా జిల్లా కలెక్టర్లతో సమన్వయంతో పనిచేయాలని, అన్ని కమిషనరేట్లు, ఎస్పీ? కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్?లను ఏర్పాటు చేయాలని ఆదేశించినట్టు వెల్లడించారు.

# తన చిట్టి తల్లికి బారసాల చేసిన రోజే.. ఆ తల్లి గుండె ఆగింది

అయితే అర్ధరాత్రి దాటాక శిరీష చెస్ట్‌లో పెయిన్ వస్తుందని చెప్పడంతో.. ఫ్యామిలీ మెంబర్స్ వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స అందిస్తుండగానే.. పరిస్థితి విషమించి.. శుక్రవారం ఉదయం ఆమె కన్నుమూసింది. దీంతో ఆ కుటుంబానికి జీవితకాలపు వేదన మిగిలింది. ఈ హఠాత్పరిణామానికి షాక్ తిన్న కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. బిడ్డ బారసాల రోజే.. తల్లి మరణించడంతో.. ఖానాపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమె మృతదేహాన్ని శుక్రవారం రాత్రి ఖానాపూర్ కు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

# ఆ ఖర్చు మొత్తం నాదే.

ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశాంతంగా ఉత్సవాలు చేసుకునేలా అందరూ సహకరించాలని సంజయ్ కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు సంచలన ఆరోపణలు

పద్ధతిని ప్రవేశపెట్టి, నిబంధనలకు విరుద్ధంగా సర్వే, డిజైన్ అడ్వాన్స్?లను 0.5 శాతం నుంచి 3.5 శాతానికి పెంచి తెలంగాణను డెకాయిట్ చేసింది ఎవరు ? వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నదెవరు ? మీరు కాదా ఉత్తమ్? ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.17 వేల కోట్ల నుంచి తట్ట మట్టి ఎత్తకుండానే రూ.40 వేల కోట్లకు పెంచుకున్న సంగతిని మరచిపోయావా ఉత్తమ్..? ఇగో మీ కాంగ్రెస్ డెకాయి?ట్ గురించి ఇప్పటికే ఎన్నోసారు చెప్పి ఉన్నా. మళ్లీ గుర్తు చేస్తున్నాను" అని హరీష్?రావు తెలిపారు

# ఆంజనేయ స్వామికి శాంతి పూజలు



నాగారం, నమస్తే హైదరాబాద్: నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో ఆంజనేయస్వామికి శాంతి పూజలు చేశారు.శ్రావణమాసం మొదలుకాగానే గ్రామాలలో నాటి నుండి ఆనవాయితీగా ఆంజనేయస్వామిని రాత్రి సమయంలో భజనలతో ఊరేగిస్తూ భక్తిశ్రద్ధలతో 21 రోజుల వరకు పూజలు నిర్వహిస్థారు. చివరి రోజు ఆంజనేయ స్వామికి చండూరం వేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇలా చేయడం ద్వారా గ్రామంలో అశుభాలు తొలిగి గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉంటారని ప్రజల నమ్మకం. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పసుపులేటి వెంకట్ రెడ్డి ,శీల కృష్ణమూర్తి ,లింగమల్లు, నరసయ్య ,ఉప్పలయ్య, మధు ,వీరమల్లు, యాదగిరి, అశోక్, రవీందర్ ,నాతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ విద్రోహ దిన నిరసనను విజయవంతం చేయాలి

## డా .కొలిపాక వెంకటస్వామి



హనుమకొండ, ఆగస్టు 31 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ వరంగల్ ఆధ్వర్యంలో నేడు సెప్టెంబరు ఒకటి ఆదివారం రోజున పెన్షన్ విద్రోహ దినంను విజయవంతం చేయాలని టి ఎస్ సి పి ఎస్ ఈ యూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర భాద్యులు డా .కొలిపాక వెంకటస్వామి ఒక ప్రకటనలో కోరారు. ఈ సంధర్భంగా హనుమకొండ లోని జయశంకర్ ఏకశిలా పార్క్ లో ఉదయం 10 గంటలకు చేపట్టే నిరసన కార్యక్రమం లో పాల్గొన్న తదుపరి ఏకశిలా పార్క్ నుండి వరంగల్ కలెక్టరేట్ వరకు జరగబోయే ర్యాలీ లో ప్రతి ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. 2004 సెప్టెంబర్ 1న నాడు ప్రవేశపెట్టిన లోపభూయిష్టమైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిపిఎస్ ఉద్యోగి పాలిట గుదిబండగా వుందే తప్ప సగటు ప్రభుత్వ ఉద్యోగికి ఏ మాత్రం ప్రయోజనం లేదని గ్రహించిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు సిపిఎస్ ప్రవేశపెట్టిన 20సంవత్సరాలకు మేల్కొని ఏకీకృత పెన్షన్ విధానాన్ని (యుపిఎస్) కొత్తగా తెరముందుకు తెస్తున్నందున, అటు సిపిఎస్ కానీ ఇటు యుపిఎస్ గానీ ఉద్యోగస్తుల డబ్బులను షేర్ మార్కెట్లో పెడుతున్నంతసేపు ఉద్యోగి కి జీవితమంతా టెన్షన్ తప్ప ఇంకా ఏమిలేదని, కొత్త కొత్త పెన్షన్ల విధానానికి వెంటనే స్వస్తి పలికి పాత పెన్షన్ ను వెంటనే పునరుద్ధరించాలని, ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా సెప్టెంబర్ ఒకటవ తేదీన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ, నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో ఏకశిలా పార్క్ దగ్గర నిరసన కార్యక్రమాలు అక్కడి నుండి వరంగల్ కలెక్టరేట్ వరకు ర్యాలీ ఉంటుందని, తెలంగాణ ఉద్యోగుల ఐకాస బాగస్వామ్య సంఘ ప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, సిపిఎస్ ఉద్యోగ, పెన్షనర్లు, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు,అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కనీ విని ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని సూచించారు.

# నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించడంలో కేంద్రం విఫలం

## సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



కాజీపేట ,ఆగస్టు 31 ( నమస్తే హైదరాబాద్) నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. శనివారం కాజీపేటలో మాలోతు శంకర్ నాయక్ అద్యక్షతన జరిగిన పార్టీ మండల సమితి సమావేశంలో కర్రె బిక్షపతి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 2014 ఎన్నికల మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజులలో నిత్యాసర వస్తున్న ధరలు నియంత్రిస్తాం అని, ప్రజలకు అందుబాటులో నిత్యవసర వస్తువుల ధరలు ఉంచుతామని చెప్పారని, కానీ గడిచిన పదేళ్లుగా ఆకాశాన్ని అంటే విధంగా ధరలు పెరిగి చుక్కల్ని చూపుతున్నాయన్నారు. మధ్య దళారులు రేట్లను ఇష్టం ఉన్నంత మేరకు పెంచుతూ పోతూ నిత్యవసరస్తులను బ్లాక్ మార్కెట్ తరలిస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా వైపల్యం చెందారని అన్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు పెట్రోల్ రూ. 74,గ్యాస్ రబ. 440,డీజిల్ రూ. 56 లోపు ఉండి, వంట నూనె ధరలు అందుబాటులో ఉండేవని,కానీ కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి పేదల పై భారం మోపారని అన్నారు. రేషన్ కార్డులు అందక పెరిగిన జనాభా కనుగుణంగా ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల పేదలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ధరల పెరుగుదలపై సెప్టెంబర్ 2న సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు హనుమకొండలోని అంబేద్కర్ కూడలి వద్ద సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు హాజరు కానున్నారని తెలిపారు.హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే ఈ నిరసన ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మండల కార్యదర్శి మునగాల బిక్షపతి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రాస మల్ల దీన, కొట్టేపాక రవి, కొట్టే వెంకటేష్, నాయకులు మంద సుమన్, స్వరూప, మనమ్మ, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు 12% రిజర్వేషన్ అమలు చేయాలి



కాజిపేట్ ఆగస్టు 31 ( నమస్తే హైదరాబాద్) హన్మకొండ జిల్లా కేంద్రంలోని,ఫాతిమా నగర్, బాల వికాస్ కేంద్రంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు మైసా. ఉపేందర్ అధ్యక్షతన జరిగిన అన్ని రాజకీయ పార్టీ నాయకులు, అన్ని ప్రజా సంఘాల నాయకులు, మరియు అన్ని కులసంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అధితులుగా పాలుగోన్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ. రాజయ్య, మాజీ యస్.సికార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి.రవి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్. మారేపల్లి. సుధీర్ కుమార్ లు మాట్లాడుతూ, యస్.సి. వర్గీకరణకు, సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 12% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈ ఉద్యోగ నోటిఫికేషన్ లలో మాదిగలకు అన్యాయం జరగకుండా వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని మాదిగలకు ఉద్యోగ, విద్యా, రాజకీయ రిజర్వేషన్లు 12% పెంచి అమలు చేయాలని వక్తలు ప్రశంగించినారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి మైసా. ఉపేందర్ కృతజ్ఞతలు,ధన్యవాదములు తెలిపినారు.ఈ కార్యక్రమంలో బోట్ల భిక్షపతి మాదిగ టి ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు.జనగాం నర్సింగ్, ఉద్యోగ సంఘాల నాయకులు గోవిందు నవీన్ కుమార్ వీరాస్వామి బండ శ్రీనివాస్ జన్ను మధు (బీజేపీ) గంగారపు అమృతరావు(కాంగ్రెస్) అరూరి రంజిత్ పరం జ్యోతి 30 సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది శనివారం నారపల్లిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని పట్టుకుని విచారించగా దాదాపు 500 గ్రాముల గంజాయి దొరికింది. వెంటనే ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతని పేరు: మహమ్మద్ సలీం, తండ్రి: రషీద్, వయస్సు:40 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తిబీ పెయింటర్, నివాసం: ఇంటి నెంబర్ 1-67, హనుమాన్ టెంపుల్ దగ్గర, నారపల్లి అని చెప్పినాడు. అతను గంజాయిని ధూల్ పేట కు చెందిన 1) బిజమ్మ బాయి, భర్త: గోపాల్ సింగ్, వయసు: 50 సం. లు మరియు ఆమె కొడుకు అయిన 2) శివ సింగ్, తండ్రి: గోపాల్ సింగ్, వయసు: 32 సం.లు వాళ్ళ దగ్గర కొనుగోలు చేసినట్లు చెప్పినాడు.పై వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని దగ్గర దాదాపుగా 500 గ్రాముల గంజాయి మరియు 1 సెల్ ఫోన్ ను సీజ్ చేసి చట్ట ప్రకారం %జతీ.అశీ :1037/24 ఖ/ూవఎ 8(ఎ) తీ/ఎ20(ఎ)(అఅ)(ూ) శీట చీణూూాూఎ% 1985 కేసు నమోదు చేసి పైన తెలిపిన వ్యక్తిని రిమాండ్ కు తరలించడం జరిగింది. ఇంకా ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలిపారుఈ సందర్భంగా మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద రెడ్డి యువతను హెచ్చరిస్తూ సూచనలు చేశారుమత్తు పదార్థాలకు, గంజాయికి యువత దూరంగా ఉండాలని ,మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, ఇందుకు కారణమవుతున్న గంజాయి పై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటికే బృందాలుగా ఏర్పడి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. మత్తు పదార్థాలు లేకుండా చేయాలన్నదే తమ ధ్యేయమన్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురి కాకుండా చూడాలన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడే వారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు.

# ఘట్కేసర్ రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించిన బండారి శ్రీనివాస్ గౌడ్



ఘట్కేసర్ ఆగస్టు 31 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఘట్కేసర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అపరిష్కృత మైన ఈ ఫ్లైఓవర్ నిర్మాణాపనులను మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి చొరవతో , వారి సొంతంగా నిధులు కేటాయించడం ద్వారా నిర్మాణ పనులు ముందుకు సాగుతున్నాయి, ఈ విషయం అందరికీ తెలిసినదే అని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ఆగిపోవడంతో మల్లారెడ్డి చొరవతో పాత టెండర్లను రద్దుచేసి కొత్త టెండర్లను పిలవడం జరిగిందని, ఇప్పుడు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లో వంతెన నిర్మాణానికి కావాల్సిన నిధులు విడుదల కాకపోవడంతో ఇక్కడి ప్రజల భదలను ఎవరు పట్టించుకోకపోవడంతో, ఇక్కడున్న కొంతమంది పార్టీలకు అతీతంగా రైల్వే వంతెన పోరు అనే పేరుతో ఒక వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసి దానికి శ్రీ మారం లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఈ సమస్యపై పోరాటం చేయడం జరిగిందని, ఈ సమస్య గురించి శాసనసభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డికి , మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వారు స్పందించి కాంట్రాక్ట్ ను పిలిపించి పనులు మొదలు పెట్టాలని ప్రభుత్వం ద్వారా వంతెన నిర్మాణానికి కావాల్సిన నిధులు విడుదల చేయిస్తామని చెప్పడంతో కాంట్రాక్ట్ పనులు మొదలుపెట్టారు. ఇప్పటివరకు జరుగుతున్న పనులు మల్లారెడ్డి ఇచ్చిన నిధులతో జరుగుతున్న విషయాన్ని ప్రజలందరికీ తెలియాలని మేము ఈరోజు పనులను పర్యవేక్షించడం జరిగిందని వారు అన్నారు. పనులు జరుగుతున్న ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా ఎటువంటి నిధులు విడుదల కాలేదు, కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని తెలిసి కూడా కళ్ళు లేని కబోదులుగా నటిస్తున్నారు. కానీ ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వం ద్వారా నిధులు విడుదల చేసి పనులు ఆగకుండా చూడవలసిందిగా, రాజకీయం చేయకుండా వంతెన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయవలసిందిగా బాధితులకు కూడా నష్టపరిహారం అందేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాము. మా పక్షాన మా బి ఆర్ ఎస్ పార్టీ తరఫున మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు మల్లారెడ్డి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మరొకసారి తెలియజేస్తున్నాము. ఈ వంతెన నిర్మాణ మొదలుపెట్టడానికి ముందుకు వచ్చిన యువతకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ రైతు సహకార సంఘం మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, బండారి ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపిటిసి చిలుకూరి గోపాల్ రెడ్డి, నాయకులు అనుభయ్, మందాడి శ్రీనివాస్ రెడ్డి గారు బొంత సుధాకర్, పల్లె విజయ్ గౌడ్, కందకట్ల రాధాకృష్ణ రెడ్డి, దేవరకొండ రాజాచారి, మైనార్టీ నాయకులు జహంగీర్, గఫార్, షానవాజ్, సద్దాం, లబ్ధిదారులు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు ఎండి సిరాజ్ గారు తదితరులు పాల్గొన్నారు

# గణపతిషోడశదీక్ష - మాలలను ధరించిన భక్తులు





కాజీపేట ఆగస్టు 31 ( నమస్తే హైదరాబాద్) వరంగల్ పట్టణంలోని హనుమకొండ జిల్లా కాజీపేటలో కొలువై ఉన్న స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి స్వామి వారి దివ్య క్షేత్రంలో ఈరోజు కొంతమంది భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చేసి గణపతి దీక్షను తీసుకొని మాలధారణ చేశారు. 16 రోజులపాటు కొనసాగే ఈ దీక్ష అతి సులువైన నియమములతో కొనసాగుతుందని దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వహకులు బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణశర్మ తెలియజేశారు. సోమిడి, సూరారం, బాపట్ల, విజయవాడ, హైదరాబాద్, నల్గొండ ప్రాంతాల నుంచి కొంతమంది భక్తులు ఈ మాల ధారణ చేయడం జరిగింది. రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ 6వ తేదీన 11 రోజుల ఏకాదశి దీక్ష తీసుకోవచ్చునని భక్తులు ఈ అవకాశాన్ని కూడా వినియోగించుకోవచ్చని, స్త్రీలు పురుషులు అందరూ ఈ గణపతి దీక్ష తీసుకోవచ్చని తెలియజేశారు. దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ మాట్లాడుతూ గణపతి దీక్ష తీసుకునే స్వాములందరికీ బిక్ష దేవాలయంలోనే ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. నేటి నుండి కొనసాగనున్న 16 రోజుల గణపతి నవరాత్రి ఉత్సవ కార్యక్రమ వివరాల గురించి తెలియ చేశారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో గణపతి దీక్ష ఇన్చార్జి దేవులపల్లి సదానందం, సోమిడి క్రాంతి,సాయి తేజ, చందు, సుధాకర్, సూరారం గణపతి దీక్ష సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. మరియు దేవాలయ మేనేజర్ లక్క రవి ,దుర్గం సుధీర్ ,పిఆర్వో మణిదీప్, అరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అవార్డు అందుకున్న సాంస్కృతిక సారధి జిల్లా కన్వీనర్ గట్ల గల్ల సంజీవ ..



జనగాం (నమస్తే హైదరాబాద్) : చిన్న వయసులోనే కళా రూపంలో కళాకారునిగా గుర్తింపు తెచ్చుకొని అతను కాలికి గజ్జ కట్టి గోసి గొంగడి వేసుకొని బహిరంగ సభలలో ఒక పాట పాడితే జనమంతా చప్పట్లు కేరింతలతో ఊపు ఊపాడు ఇతనే కళాకారుడు గట్టు గల్ల సంజీవ గద్దర్ అవార్డు అందుకున్నారు .తొర్రూరు పట్టణంలో బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గిద్దె గళం సంస్థ గిద్దె రాం నర్సయ్య నిర్వహించిన. ప్రజాయుద్ధ నౌక గద్దర్ అవార్డుల ప్రధానోత్సవంలో లింగాల గణపురం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ప్రజా ఉద్యమ గాయకులు సాంస్కృతిక సారధి జిల్లా కన్వీనర్ గట్టగల్ల సంజీవకు పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి,ప్రొపెసర్ కాశిం,గద్దర్ అన్న బిడ్డ వెన్నెలక్క దరువు అంజన్న,పసునూరి రవీందర్,గిద్దె రాం నర్సయ్య,యోచన మరియు ప్రముఖుల చేతుల మీదుగా గద్దర్ అవార్డు అందుకున్నారు,ఈ సందర్బంగా కళాకారుడు గట్టగల్ల సంజీవ మాట్లాడుతూ. ఒక సామాజిక వేత్త,విప్లవకారుడు,ప్రజా యుద్ధ నౌక ప్రజాగాయకుడు దివంగత గద్దర్ అన్న అవార్డు నాకు రావడం నా జీవితంలో మరుపురానిది అని తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతిభావంతులైన కవులను కళాకారులను ఉద్యమ ప్రముఖులను గుర్తించి గిద్దె గళం సంస్థ గద్దర్ అవార్డుల కార్యక్రమం నిర్వహించారని జనగామ జిల్లా లింగాల గణపురం నుండి గద్దర్ అవార్డుకు నన్ను ఎంపిక చేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ అవార్డు రావడంపట్ల జిల్లా కవులు కళాకారులు గుగ్గిళ్ల నర్సన్న జనగామ శంకర్ పిన్నింటి రత్నం డప్పు నరేష్ గడ్డం రాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు

# నాగారం తుంగతుర్తి ప్రధాన రహదారిపై కూలిన చెట్టు



నాగారం ,నమస్తే హైదరాబాద్ : శనివారం కురిసిన భారీ వర్షానికి నాగారం నుండి తుంగతుర్తి కి వెళ్లే ప్రధాన రహదారిపై నాగారం గ్రామ శివారులో నీ మూల మలుపు వద్ద చెట్టు కూలి రోడ్డుపై పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూలిన చెట్టు రోడ్డు పై సగని కంటే ఎక్కువ ఆక్రమించడం వలన ఆధమరిస్తే ప్రాణాలు గాల్లో కలవాల్సిందేనని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో పర్యవేక్షించాల్సిన ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు అధికారులు వెంటనే స్పందించి చెట్టును తొలగించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు..

# తూములు ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్



ఘాట్ కేసర్ ఆగస్టు 31 (నమస్తే హైదరాబాద్) ఘట్కేసర్ మండలం, వెంకటాపూర్ లోని నాడెం చెరువు తూంను రాత్రికి రాత్రే ధ్వంసం చేసి చెరువు లోని నీళ్లు తీయాలనీ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ డిమాండ్ చేశారు . శనివారం నాడెం చెరువు ను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ... నాడెం చెరువు కబ్జా చేసిన వారే తూంలను ధ్వంసం చేసారని. దీని వల్లన ఎఫ్ టి ఎల్ పరిధి తగ్గించాలనే దుర్ధదేశం తో కొందరు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ విషయమై హైడ్ర కమిషనర్ కు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ప్రత్యేక జి ఓ లతో రోడ్డును కుదించారాని ఆరోపించారు. తూము ధ్వంసం చేసిన వారిపై. రోడ్డు ఇరుకు చేసిన వారి పై చర్యలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, ఘట్కేసర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# కాజీపేట దర్గా కి చాదర్ పంపిన స్పీకర్ గడ్డం ప్రసాద్



ఘట్కేసార్ ఆగస్టు 31 (నమస్తే హైదరబాద్) మైనారిటీ సోదరుల ఆధ్వర్యంలో దర్గా కాజిపేట్ అఫ్జల్ బియాబానీ ఉర్స్ ఉత్సవంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా చాదర్ పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ మెంబర్ ముజుబుద్దిన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉస్మాన్ మహమ్మద్ ఖాన్, మరియు జాకీర్, రహీం, అయాజ్, మతిన్, ఖాదర్, యూసుఫ్, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ షేక్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు

# షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పేదింటి బిడ్డకు ఒక వరం...

## చెక్కులను లబ్ధిదారులకు అందించిన దేశగోని శ్రీనివాస్ గౌడ్



పీర్జాదిగూడ ,(నమస్తే హైదరాబాద్ ): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకం పేదంటి ఆడపిల్లలకు ఒక వరమని దేశగోని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కళ్యాణ్ లక్ష్మి పథకం కింద మంజూరైన రూ. 1,00,116 చెక్కును లబ్ధిదారులు వరికుప్పల నీల సత్యనారాయణ కు మాజీ డైరెక్టర్ దేశ గొని శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న అన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

## పాల్గొన్న ఈటల రాజేందర్, మల్లారెడ్డి, వజ్రేష్ యాదవ్



ఘాట్ కేసర్ ఆగస్టు 31 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘటకేసర్ మండల పరిధిలోని ఘటకేసర్ మున్సిపల్, ఘటకేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలో ఎంపీడీవో ఆఫీస్ లో శనివారం నాడు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ లబ్ది దారులకు మంజూరైన చెక్కులను, మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ చేతులమీదుగా పంపిణి చేశారు, ఘట్కేసర్ మండలంలోని ఘట్కేసర్ మున్సిపాలిటీకి (20) పోచారం మున్సిపాలిటీ (17), గ్రామాలు కొర్రెముల (5), కాచువాని సింగారం(2), ఏదులబాద్(2), ఔషపూర్ (2), మరిపెల్లిగూడ (1) మొత్తంగా ఘట్కేసర్ మండలానికి 49 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్మన్ పావని జంగయ్య యాదవ్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీ, వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ సమస్యలపై ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి పత్రం అందజేత.



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్ ఐఏఎస్ గారిని కలిసి ఉ ద్యోగ సమస్యలపై, ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. బుర్ర వెంకటేశం గౌడ్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ పరిచయంలో ఉన్నదని త్వరలోనే పరిష్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఏ జేఏసీ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి దయాకర్, ప్రతినిధులు శ్రీనివాస్, రాజు, రవీందర్ రెడ్డి ,నరేష్, రవీందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు..

# గ్రంథాలయాల అభివృద్ధి మేదో మదన సదస్సును జయప్రదం చేయండి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 31 : తెలంగాణ లైబ్రరీ డెవలప్మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయాల అభివృద్ధి కోసం నేడు నిర్వహించే మేదో మదన సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ లైబ్రరీస్ డెవలప్మెంట్ ఫోరం కమిటీ సభ్యురాలు, వెంపటి దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,స్వచ్ఛంద గ్రంథాలయ నిర్వాహకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాలో సాంఘిక, రాజకీయ, వికాస, ప్రగతిశీల అభ్యుదయ ఉద్యమాలను ప్రభావితం చేయడంలో గ్రంధాలయాలు కీలకపాత్ర పోషించాయన్నారు. ప్రస్తుత పరిస్థితులలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గ్రంథాలయాలు నిరాదరణకు గురవుతున్నాయని, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో లైబ్రరీల అభివృద్ధికి ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించే సదస్సు కు ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ తో పాటు మేధావులు హాజరవుతుండడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేసుకోవడం కోసం జిల్లాలోని పుస్తక ప్రియులు, గ్రంథాలయ పోషకులు, స్వచ్ఛంద సంస్థలు, రచయితలు,కవులు, ప్రగతిశీల ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజలే గద్దరన్న వారసులు

- గద్ధరన్న విగ్రహాలను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- గద్దర్ కుమారుడు గుమ్మడి సూర్య కిరణ్



హనుమకొండ ఆగస్టు 31 నమస్తే హైదరాబాద్ భారతదేశ పీడిత ప్రజల విముక్తి కోసం తుదివరకు పోరాడిన గద్దర్ అన్నకు నిజమైన వారసులు పీడిత ప్రజలేనని గద్దర్ కుమారుడు గుమ్మడి సూర్య కిరణ్ అన్నారు. గద్ధరన్న విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ కొండ్ర నర్సింగరావు అధ్యక్షతన శనివారం హన్మకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో జరిగిన గద్దరన్న ప్రథమ వర్ధంతి లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పీడిత ప్రజల విముక్తి కోసం తుదివరకు త్యాగపూరిత పోరాటం చేసిన గద్దరన్న విగ్రహాలను, స్మృతి కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రజా పాలన కొనసాగిస్తామని చెప్పిన తెలంగాణ ప్రభుత్వంపై ఉందని అన్నారు. గద్ధరన్న స్ఫూర్తితో చెట్టు పుట్టతో మమేకమై జీవిస్తున్న ఆదివాసీల రక్షణ కోసం, అణగారిన ప్రజల హక్కుల కోసం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు సంగంరెడ్డి పృధ్వీరాజ్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలను, వారి కష్టాలను అర్థం చేసుకున్న మహా నాయకుడు గద్ధరన్న అని, పేద ప్రజలకు పెద్ద అండగానున్న గద్ధరన్న లేకపోవడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. తెలంగాణ నలుమూలల్లో తన ఉద్యమ యాత్ర కొనసాగించిన గద్దర్ అన్న ప్రజలకు ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ప్రత్యక్షమై దిక్కులేని ప్రజలకు పెద్ద దిక్కుగా నిలిచిన గుండెనిండా ప్రేమ కలిగిన మహా నాయకుడని అన్నారు. గద్ధరన్న ప్రతి మాటలో, ప్రతి అడుగులో, ప్రతి పాటలో పీడిత ప్రజల విముక్తి కోసం సందేశముందని అన్నారు. త్యాగానికి ప్రతిరూపమైన గద్దరన్న తన భార్య, బిడ్డ, కొడుకు గురుంచి ఆలోచన చేయకుండా ప్రజల కోసమే పని చేసి అమరజీవిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ పుట్టుక, చావు తనది బతుకంతా ప్రజల పక్షాన నిలబడి కలబడి పోరాటం చేసిన గద్దర్ చరిత్రను వివరంగా నమోదు చేసి ప్రజలకు అందివ్వాలని అన్నారు. వరంగల్ కేంద్రంగా జరిగిన ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్న గద్ధరన్న స్మృతి కోసం బాగంగా వరంగల్ లో రెండు ఎకరాల్లో గద్ధరన్న స్మృతి వనం, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని వరంగల్ జిల్లా ఎమ్మెల్యే, మంత్రులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం విముక్త చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ గద్దర్ అన్నను, గద్దర్ చరిత్రను చంపాలని, రూపుమాపాలని చూస్తున్నారని, ఏ పార్టీ కోసం ఆయన తన సర్వస్వాన్ని త్యాగం చేశాడో ఆ పార్టీ నేడు గద్దర్ అన్నను స్మరించుకోవడం లేదని, ఆ పార్టీ అనుబంధ సంఘాలు, ఆయన పని చేసిన విభాగం కూడా గద్దర్ అన్న యాది సభలు పెట్టకపోవడం బాధాకరమని అన్నారు. నిజమైన పేదలు, పీడిత వర్గాల ప్రజలు గద్దర్ అన్న యాది సభలు పెట్టుకుంటున్నారని, గద్దర్ అన్న మరణాన్ని, గద్దర్ అన్న పతనాన్ని కోరుకున్న వారు నేడు గద్దర్ వర్ధంతి సభల్లో మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. గద్దర్ అన్న సాహిత్యం మీద తెలంగాణలో ఏ విశ్వ విద్యాలయంలో సదస్సులు జరగడం లేదని, గద్దర్ చరిత్రను, సాహిత్యాన్ని, ఆయన ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో చర్చకు పెట్టాలని, గద్దర్ మార్గాన్ని ముందుకు తీసుకు పోవడానికి అందరం కలిసి ఐక్యంగా కదలాలని, గద్దరన్న స్మాకార్థంతో పాటు ఆయన ఆశయాలను కొనసాగించడానికి వరంగల్ లో ఒక స్మారక భవనాన్ని ఏర్పాటుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గద్దర్ అన్న విగ్రహ ప్రతిస్టాపనకు దోపిడి వర్గాల నుండి సొమ్ము తీసుకోకుండా పేద ప్రజల సొమ్ముతోనే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఆల్ ఇండియా ఒబిసి జాక్ నాయకులు సాయిని నరేందర్ మాట్లాడుతూ మార్క్స్, లెనిన్, మావో బాటలో నడిచిన గద్ధరన్న బుద్ధుడు, అంబేద్కర్ మార్గంలో విలువల సమాజ నిర్మాణంతో పాటు బహుజన రాజ్య స్థాపనకు కృషి చేశారని, ఆయన మార్గంలో అందరం నడవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గద్ధర్ కోడలు సరిత, గద్దర్ సహచరుడు సి ఎల్ యాదగిరి, వివిధ సంఘాల నాయకులు సుంకరి భిక్షపతి, పటేల్ వనజక్క, సోమ రామమూర్తి, సాయిని నరేందర్, నున్న అప్పారావు, తాడిశెట్టి క్రాంతి కుమార్, మచ్చ దేవేందర్, బండి మొగిలి, చింతకింది కుమారస్వామి, నలిగింటి చంద్రమౌళి, సాగర్, సింగారపు అరుణ, వెంగళ్ రెడ్డి, రాంబ్రహ్మం, మన్నె బాబురావు, గాజాల గోవర్ధన్, చుంచు రాజేందర్, దూడల సాంబయ్య, కేడేల ప్రసాద్, మదుపాక ఎల్లయ్య, ఇమాన్యుల్, అశోక్, ఐతం నగేష్, గడ్డం శరత్, రాజ్ మహ్మద్, సద్గుణ, నీలిమ, తెలంగాణ కొమురయ్య, బుంగ జ్యోతి, నర్సింగరావు, నేదునూరి రాజమౌళి, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, న్యాయవాదులు పులి సత్యనారాయణ, కూనూరు రంజిత్ గౌడ్, రాచకొండ ప్రవీణ్, గురిమిల్ల రాజు, కుమార్, చింత నిఖిల్ కుమార్, వెంకట్రాజం, ఎగ్గడి సుందర్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడవెండి మొట్టమొదటి సర్పంచ్ కొమ్మగళ్ల.ఎల్లయ్య(70)గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో తుదిశ్వాస విడిచాడు. శనివారం వారి స్వగృహానికి వెళ్ళి ఎల్లయ్య భౌతిక దేహానికి గులాబీ వస్త్రం కప్పి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వమల్లేశం,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి, అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క.రమేష్,కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపెళ్లి.మహేష్,సీనియర్ నాయకులు ఎరువ.రైఫిల్ రెడ్డి, దరగాని.రాములు,కొళ.యాదయ్య,జెర్రిపోతుల.సాయిలు,పడమటింటి.కొమురయ్య,కాశబోయిన. నగేష్,బాషిపాక.రాములు,అంజయ్య,కుమార్,కత్తులసుధాకర్,మండల యువజన నాయకులు సులుగురి.మహేష్,బాషిపాక అశోక్, ఉడుత రాజుకుమార్,అరవింద్ సురేష్,చింటు ,తదితరులు

# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు



నమస్తే హైదరాబాద్, శేర్లింగంపల్లి న్యూస్ : వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా శనివారం మాదాపూర్ లోని శిల్పారామంలో పలువురి నృత్యకారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విశాఖపట్నం నుంచి విచ్చేసిన చందన డాన్స్ ఆకాడమీ గురువు కూచిపూడి నాగ చందన తన శిష్య బృందంతో కలిసి ప్రదర్శించిన నృత్యాలు అధ్యాంతం. ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో శుక్లాం భరధరం, మూషిక వాహన, భావములోన, తాండవ నృత్యకారి, మహాలక్ష్మి అష్టకం, తారంగం, నృత్యతి, చిన్న శిశువు, శివ పంచాక్షర స్తోత్రం భజమానప మంగళం అంశాలను శ్రీనిధి, సంహిత, వేధశ్రీ, కుషిత, శాన్వి కృష్ణ, సహస్ర, రమ్య, శ్రీవాసు, పర్ణిక, నయన, లాస్య, పల్లవిలు కూచిపూడి నృత్యరూపకంలో ప్రదర్శించారు.

# సైబరాబాద్ లో ఆరుగురు పోలీస్ అధికారుల పదవీ విరమణ

## సిబ్బందికి సీపీ అవినాష్ మొహంతి ఆత్మీయ సన్మానం



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషనలలో పనిచేస్తున్న 6 పోలీసు అధికారులు పదవీ విరమణ చేసారు.సైబరాబాద్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న బాలానగర్,రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్ట్ ,గచ్చిబౌలి, సైబరాబాద్ ఆవరణలోని పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు శనివారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా వారిని సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగరీత్యా పదవీ విరమణ సహజమని, ఇన్నిరోజులు ఉద్యోగరీత్యా బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారికి అందాల్సిన పారితోషికాలకు సంబంధించిన పత్రాలు, బెనిఫిట్ ఫండ్ నగదును అందజేశారు.జాయింట్ సీపీ (ట్రాఫిక్) డి. జోయల్ దేవిస్,ఈఓడబ్ల్యు డీసీపీ ప్రసాద్,ఏడిసిపి (అడ్మిన్) రవిచందన్ రెడ్డి,సిఎస్ డబ్ల్యు ఏడిసిపి శ్రీనివాసరావు, హెడ్ క్వార్టర్స్ ఏడిసిపి షమీర్, ఎసిపి (అడ్మిన్) ఇంద్రవర్ధన్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ జగదేశ్వర్, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ , హిమాకర్, ఏఎస్ఐ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..